మానవుడు ఎన్ని భౌతిక విద్యలు నేర్చినప్పటికి చిత్తశుద్ధి ఒకటి లేకుండిన ఆత్మతత్వాన్ని అర్థం చేసుకోలేడు. మానవుడు ఎన్ని డిగ్రీలు సంపాదించినా, టైటిల్స్ పొందినా చిత్తశుద్ధి లేకుండిన తనను తాను గుర్తించుకోలేడు.

వేద వేదాంగములు వల్లెవేసియున్న
గద్య పద్యంబులను గూర్పగలిగియున్న
చిత్త శుద్ధియె లేకున్న చెడును వాడు.

కనుక వేదవేదాంగ విద్యలు నేర్చటంగాని, శాస్త్రములు వల్లెవేయటంగాని, పద్యగద్యములను కూర్పకలిగినా చిత్తశుద్ధి లేనివాడు కేవలం ఒక గ్రామఫోను వంటివాడు. కన్నులున్నవాడు కనులు తెరుస్తే జగత్తులో నున్న కొన్ని వస్తువులనైనా చూడగలడు. ఎంత గొప్ప పండితుడైనా కనులే లేకుండిన దగ్గర నున్న వస్తువును కూడా తాను చూడలేడు. గాఢ నిద్రలో వున్నవాడు మహా ఘనుడైనప్పటికిని ఏ వస్తువును కూడ జాగ్రదవస్థలోనున్న జగత్తును చూడలేడు. ఏ విద్యలు తెలియని అమాయకుడు మేలుకున్నప్పటికి జగత్తును చూడగలడు. అదే విధంగా మానవుడెన్నియో సాధనలు చేస్తున్నాడు. ఆధ్యాత్మికంగా ఎన్నియో పరిశోధనలు సలుపుతున్నాడు. జపతపాది యాగములను ఆచరిస్తున్నారు. ఎన్ని చేసినప్పటికిని లోపల చిత్తశుద్ధి మాత్రం అత్యవసరం. అది లేకుండిన ఆధ్యాత్మికము లోపల ఏమాత్రం ముందంజ వేయలేడు.

ఆత్మతత్వము తానే అయివున్నాడు. తనను తాను గుర్తించుకోలేక పోవటానికి కారణం ఏమిటి? చిత్తశుద్ధి లేక పోవటమే. నివురుగప్పిన నిప్పువలె ఆత్మ వికారమనే నివురుతో నిండి వుంది. పైన కప్పబడిన నివురును తీసివేసినప్పుడు నిప్పు సహజంగానే కనుపిస్తుంది. అదే విధంగా అహంకారము, మమకారము రెండు కప్పబడటం చేత మానవత్వంలో వున్న ఆ దివ్యత్వమనే ఆత్మతత్వాన్ని గుర్తించుకోలేక పోతున్నాడు. ఈ అహంకార అభిమానములను నిర్మూలం గావించినప్పుడే ఆ ఆత్మను తాను తానుగా గుర్తిస్తాడు. మానవునకు అహంకారము మహా ప్రమాదము. ఏది లేక పోయినా కొంతవరకు జీవించ వచ్చునుగాని అహంకారము చేత మానవత్వాన్ని కొంతవరకు నిర్మూలం గావించుకుంటున్నాడు. ఈ అహంకారమునకు మూలకారణమేమిటి? ధనమా లేక విద్యనా లేక బలమా? ఏదికాదు. ఇవన్నీ క్షణభంగురములు. ఐతే ఈ అనిత్యము, అశాశ్వతము అయిన దానిని ఆధారం చేసుకొని నిత్యసత్యమైన దివ్యత్వాన్ని విస్మరిస్తున్నాడు మానవుడు.

మానవునకు, పశువునకు యేమాత్రం వ్యత్యాసము లేదు. పశువుకు భార్య

బిడ్డలుంటున్నారు. మనిషికి భార్యబిడ్డలుంటున్నారు. పశువు త్రాగుతోంది, తింటున్నది. మనిషి త్రాగుతున్నాడు, తింటున్నాడు. పశువు నిద్రిస్తుంది ఆకలి అనుభవిస్తోంది. మనిషి కూడా నిద్రిస్తున్నాడు, ఆకలి దప్పులను అనుభవిస్తున్నాడు. పశువుకూ కొన్ని ఆశలుంటున్నాయి. ఇంక చతుష్పాద పశువుకు, ద్విపాద పశువుకు యేమిటి వ్యత్యాసము? జంతూనాం నరజన్మదుర్లభము. నరుడు కూడా ఒక జంతువులో చేరినటువంటి వాడె. ఐతే యీ జంతువులో వున్న భావాలు ఉన్నతమైన స్థాయికి చేరినప్పుడే మానవుడౌతాడు. ఈనాటి మానవునిలో స్వార్థము స్వప్రయోజనము యీరెండు పెద్ద పిశాచాలవలె చేరివుంటున్నాయి. తద్వారా జగత్తునే మరచిపోతున్నాడు. మానవుడు జగత్తులో జన్మించినపుడు ఆదర్శప్రాయుడైన మానవునిగా రూపొందాలి. అందుకు తగిన సద్గుణములు, సదాలోచనలు, సత్ప్రవర్తనలు అభివృద్ధి గావించుకోవాలి. ఇతరులకు చెడు జరిగే విధంగా మనం పాల్గొనరాదు. వారిని lead చేయకూడదు. ఈనాటి మంచికులములో పుట్టినవారు కొందరు దురభ్యాసముల చేత, స్వార్థము చేతను bad lead చేస్తున్నారు. ఇలాంటి వారు పశువుల కన్నా హీనమైన వారు. వీరంతా కేవలం మనసును మాత్రమే అనుభవిస్తున్నారు. మనసు ననుభవించేవాడు పశువుతో సమానము. బుద్ధిని అనుభవించేవాడు పశుపతితో సమానము. ప్రతి దానికి కూడా ఒక discrimination వుంటుంది. Is it right or wrong? Is it good or bad అనే discrimination చెయ్యాలి. మానవుడు discrimination లో పూర్తి fail అయిపోతున్నాడు. కేవలం చిన్నచిన్నవాటికి లోబడిపోతున్నాడు.

మానవుడు master కావాలిగాని slave కాకూడదు. ఈనాడు senses కంతా slave అయిపోతున్నాడు. mind కి slave అయిపోతున్నాడు. ఇంక వాడు master ఎలా కాగలడు? Master అనగా మన senses కు మనం master గా వుండాలి. మన control లో పెట్టుకోవాలి senses ను. అప్పుడే నీవు master కాగలవు. నీవు master కాకుండా బానిసైపోతే ప్రపంచానికే దుర్మార్గమును అందించినవాడవవుతావు. కైక మహారాణి. ఆమె master. కాని మంధర ఆమె servant. servant కు దాసురాలై పోయింది. చూశారా! కైక తన servant ను తన control లో పెట్టుకోవాలి. కాని servant control లో master పోయినప్పుడు ప్రపంచములో చెడ్డ పేరును పొందింది. కనుకనే మానవత్వంలో దుర్భావములు, దుశ్చింతలు ప్రవేశించరాదు. చెడ్డ మాటలు చెప్పకూడదు. చెడ్డ మాటలు వినకూడదు. చెడ్డ మాటలు తలవకూడదు. చెడ్డ పనులు చేయకూడదు. దీనికి నలుసురు ఆదర్శములు.

మంధర చెడ్డమాటలు చెప్పుతూ వచ్చింది కైకకు. అనగా శ్రీమన్నారాయణుడైన రామచంద్రమూర్తిని అరణ్యానికి పంపటానికి తగిన దుర్బోధలు చేసింది. రామునిలో లేని దుర్గుణాలను అభివృద్ధి గావించింది. కైకను బోధించింది. రాముడు మహా సద్గుణవంతుడు. అలాంటి సద్గుణవంతుడైన రాముని యందు కూడా దోషములను నిర్మించింది. అలాంటి మాటలను కైక వినింది. చెప్పినటువంటి మంధరను ఎవరూ గౌరవించటంలేదు

ఈనాడు లోకంలో. విన్నటువంటి కైకను కూడా ఎవ్వరూ గౌరవించటం లేదు. ఆస్త్రీల యొక్క పేర్లను ఎవరూ పెట్టుకోటం లేదు. ఎవరైనా స్త్రీలలో కైక అని వుంటున్నారా? ఎవరైనా స్త్రీలలో మంథర అని వుంటున్నారా? ఆ చెడ్డ పేర్లు కూడా మాకక్కర లేదని ఆపేరును కూడా దూరం చేసుకున్నారు. కనుక ఈనాడు చెడ్డ మాటలు చెప్పేవారు మంథరతో సమానము. ఈ చెడ్డ మాటలు వినేవారు కైకతో సమానము.

ఇంతే కాకుండా నిరంతరము మంచివారిపైన చెడు సంకల్పాలు అభివృద్ధి పరచుకుంటూ ఆ చెడ్డ చేత ధర్మమూర్తులైన వారిని కూడా దుర్మార్గులుగా, అధర్మ మూర్తులుగా భావిస్తూ వచ్చారు. దుర్మార్గులైన కౌరవులు నిరంతరము ధర్మమూర్తులైన పాండవుల చెడును తలుస్తూ వచ్చారు. ఎప్పుడు పాండవులు హీనమై పోతారా, ఎప్పుడు పాండవులు నశించి పోతారా ఎప్పుడు పాండవుల రూపనామం లేకుండా పోతుందా అని చెడ్డనే చింతిస్తూ వచ్చారు. అతనే దుర్యోధనుడు. పురుషులలో ఎవరైనా దుర్యోధనుడు అని పేరుపెట్టుకున్నారా? ఎందుకంటె చెడు తలంపులు వుండటం చేత వారు దుర్యోధనునితో సమానము. ఆ దుర్యోధనుడు నిరంతరము దుఃఖమునకే గురై పోతాడు.

ఇంత చెడ్డ కార్యములు చేయుటము. మహాశక్తి సంపన్నుడు రావణుడు. అతడు ఎంతో భక్తిశ్రద్ధలతో తపస్సు గావించిన వాడు. ఎన్నివుండి యేమి ప్రయోజనము. పరస్త్రీ అపహరణ మహాపాపము. ఇంతకంటె దుర్మార్గుడు మరొకడు లేడు. ఇలాంటి వారిని శిక్ష చెయ్యాలి. అందువల్లనే భగవంతుడు రామావతారము ఎత్తి ఆరావణుని సంహరించాడు. ఎంత భక్తి వుండి యేమి ప్రయోజనము? ఎన్ని సద్గుణములుండి యేమి ప్రయోజనము. పరస్త్రీని అపహరించటము మహాపాపము. అంతకంటె మహాపాపము యింకోటి లేదు. మానవాకారం వుండవచ్చును గాని వారు మహా రాక్షసులే. ఆ రాక్షసత్వాన్ని హతమార్చే నిమిత్తమై రాముడు అవతరించాడు. అలాంటి రావణ అనే పేరు మగవారెవరన్నా పెట్టుకుంటున్నారా? అలాంటి దుర్మార్గుల ముఖము కూడా చూడరు. అందువలనే వారిపేరు ఎవరూ పెట్టుకోరు. మానవాకారం వుండవచ్చును. కాని మానవుడౌతాడా? కానే కాడు. కనుక ఆకారం మానవత్వానికి గుర్తు కాదు. ఆచారం మానవత్వానికి గుర్తు.

జగతిని జీవించువాడు మనుజుడు కావలె మొదట
దనుజులందు దుష్టత్వము పొగడువాడు చవట
బ్రహ్మవిద్య నేర్చి యిచట ఆత్మత్వను గనుగొనుట
రాజయోగమునకు బాట యిదియే శ్రుతులు చెప్పుమాట.

కనుకనే యీ వేద ప్రమాణమనేది ఎంతయో పవిత్రమైన మార్గాన్ని అనుసరింప బోధింది. కనుక మానవుడు ఆత్మస్వరూపుడే. ఈ అహంకార మమకారముల చేత కప్పబడి తాను మానవునిగా భావిస్తున్నాడు. ఈ అహంకార మమకారములను నిర్మూలం గావించినవాడు సాక్షాత్తు ఆత్మస్వరూపుడుగానే వుంటాడు.

ఒక చిన్న ఉదాహరణ. ఘటము లోపల సూర్యుని యొక్క ప్రతిబింబము కనుపిస్తోంది. ఘటము వుండినా లేక పోయినా, జలము వుండినా లేకపోయినా, జలము స్థిరముగా వుండినా లేకపోయినా సూర్యుని యొక్క ప్రతిబింబమునకు యేమాత్రం లోటు వుండదు. ఎప్పుడూ ఆ యొక్క reflection గా వుంటుంది. జలము వుండినప్పుడు కనుపిస్తుంది. జలము లేకుంటే కన్పించదు. ఆత్మ అనేది సర్వత్ర వుంటున్నది. చిత్తశుద్ధి కలవాని యందు అది చక్కగా ప్రతిబింబిస్తుంది. ఇక చంచలత్వానికి మూలకారణం ఏమిటి? ఇప్పుడు జలములో సూర్యప్రతిబింబము కనుపిస్తోంది. ఇదే ఆ జలము స్థిరంగా వున్నప్పుడు ఆ సూర్యబింబం కూడా స్థిరంగా వుంటుంది. ఐతే చిటాలు కొంచెం కదలితే ఆ reflection గా కూడా కదులుతుంది. కాని Real Sun కదలటంలేదు. ఆ reflection గా వున్న జలము కదలటంచేత సూర్యుడు కూడా కదలుతున్నాడని మనం భావిస్తున్నాము. కాని భగవంతుడు కదలే వాడు కాదు. నిర్గుణం, నిరంజనం, సనాతనం, నికేతనం, నిత్యశుద్ధ బుద్ధ నిర్మ స్వరూపిణం. తాను ఎప్పుడూ కూడా అచలంగానే వుండేవాడు.

భారతీయ సంస్కృతి యందు ఈశ్వరుడు కైలాసవాసి అన్నారు. ఈ కైలాసము ఎక్కడ వున్నది అంటే హిమాచలములో అన్నారు. హిమాచలమంటే ఏమిటి? హిమమనగా చల్లదనము. అచలమనగా కదలనటువంటిది. హిమమనగా మన హృదయంలో శాంతి. ఆ శాంతి అనేదే చల్లదనము. అది కదలనిదిగా వున్నప్పుడు అదే అచలము. కాబట్టి హిమాచలమనగా మహా పవిత్రమైన, పరిశుద్ధమైన, నిశ్చలమైన మన హృదయమే హిమాచలము. అక్కడే వున్నాడు ఈశ్వరుడు. కాబట్టి ఏ ఋషికేశ్ కో మనం పోనక్కరలేదు. హిమం పవిత్రం చల్లదనము, అచలం చలించనిది. చలించని మనస్సు భ్రమించని దృష్టి. స్థిరమైన భావము అదే మన హృదయము. అక్కడే వుంటున్నాడు భగవంతుడు. కనుక భగవంతుడెక్కడో లేడు. మన మనస్సు చలించటం చేతనే యీ యొక్క ప్రతిబింబాలు చలించినట్టుగా కనుపిస్తున్నాయి.

విద్యార్థులు చక్కగా గుర్తించవలసిన విషయం. పుట్టినవాడు బాలుడైనా కాని నేను అనే పదం అక్కడే వుంది. వృద్ధుడైనా నేను అనేది వుంది. బాల్యము నుండి వృద్ధత్వం వరకు శరీరం మారిపోతున్నది గాని యీ నేను అనేది మారటంలేదు. ఆ మారనటువంటి 'నేను' నేను. ఈ బాల్యము, యవ్వనము, వార్ధక్యము మారుతున్నాయి. కాని నేను అనే పదమునకు బాల్యము, యవ్వనము, వార్ధక్యము నకు యేమాత్రం సంబంధము లేదు. ఈ నేను అనేది అందరిలోనూ వుంటుంది. కాబట్టి అందరి యందు వున్న ఆ నేను అనేదే ఆత్మ. కనుక వారి రూప నామములు వేరు వేరుగా వుండవచ్చు. చూడండి జాగ్రత్ స్వప్న సుషుప్తి. ఈ జాగ్రత్ స్వప్న సుషుప్తి మారుతున్నాయి. జాగ్రత్తలో వున్నవాడూ నేనే స్వప్నములో వున్న వాడూ నేనే. సుషుప్తిలో వున్న వాడూ నేనే. జాగ్రత్ స్వప్న సుషుప్తులు మారినాయి గాని 'నేను' అనేది మారలేదు. కనుక యేది మారనిదో అదే నేను. మారనటు

30711 8905

వంటిదే ఆత్మతత్వము. కనుక అట్టి ఆత్మతత్వాన్ని గుర్తించటానికి మానవత్వములో వున్న యీ కోతి బుద్ధులను దూరం చేసుకోవాలి. ఈ కోతి బుద్ధులకు మూలకారణం ఏమిటి? పూర్వజన్మలో వాడు కోతై పుట్టి వున్న మాట. దాని శేషము ఇంకా వీనిలో నిలిచి వున్నాయి. ఎందుకంటె చేతిపైన ఒక కురుపు లేచింది ఆ కురుపు మాని పోయినా దాని మచ్చ అక్కడ వుంటుంది. అదే విధముగా నీవు జన్మ మారినప్పటికి వాని బుద్ధులింకా నీలో వుంటున్నాయి. కాబట్టి నేను క్రిందటి జన్మలో కోతిని. ఇకపైనైనా కోతిని కాకూడదు అని విచారణ చేసి నేను మనిషిని మనిషిని అనే భావాన్ని పెంచుకోవాలి. అదే మొట్టమొదట మనం realise చేయాలి. I am man not animal. I am man half truth. I am an animal half truth. ఈ రెండు half truth లు చేరి full truth అవుతుంది. అప్పుడే నీలో animal thoughts రాకుండా వుంటాయి. I am man not an animal. Man అని చెప్పుకుంటున్నావు గాని animal గా ప్రవర్తిస్తున్నావు. ఈ animal quality ని మనం control చేయటానికి I am not an animal. ఈ రోజుల్లో animal better. animal కు ఒక సీజన్, ఒక రీజను వుంటుంది. మనిషికి no season, no reason. worse than an animal. కనుక అటువంటి వానిని మానవునిగా భావించరాదు. కనుక మనం మానవునిగా వుంటుండాలి.

మానవ. మ అనగా అజ్ఞానము. న అనగా లేకుండా. వ అనగా వర్తించటము అజ్ఞానం లేకుండా వర్తించేవాడే మానవుడు. మా అనగా కాదు. నవ అనగా క్రొత్త. నేను కొత్తవాడిని కాదు. అనేక జన్మలనుండి వస్తున్నదు పాతవాడనే నేను. మానవ. నవ క్రొత్త మ. కాదు. నేను క్రొత్త వాడను కాదు. ఇక్కడ యింకొకటి. మానవ. ఈ మానవత్వమనగా నవత్వము తో కూడినది. నవ అనగా ఆత్మ. ఈ ఆత్మయే పంచభూతములకు స్థానము. శబ్దస్పర్శ రూప రస గంధాదులు ఆత్మనుండే ఆవిర్భవించినటువంటివే. ఆత్మనుండి ఆకాశము, ఆకాశము నుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్నినుండి జలము, జలమునుండి భూమి. భూమినుండి మానవుడు. కడపటిదైన మానవునకు, మొదటిదైన ఆత్మకు సన్నిహిత సంబంధ బాంధవ్యము వుంటుంది. ఈ హారము కుడుతూ కుడుతూ పోయినాము. కట్టకడపటికి నిల్పివేశాము. ఈ కడపటిది మొదటిది రెండూ చేర్చినప్పుడే ఈ హారము తయారౌతుంది. కాబట్టి beginning, end రెండూ చేరాలి. Beginning ఆత్మ end మానవ. ఈ మానవత్వం ఆత్మతత్వంలో చేరుతే జీవితమనే garland తయారౌతుంది. కనుక మనం యీ garland గా తయారు కావాలి. ఈ garland లో రెండు రకాలున్నాయి. పుష్పములు అనేకముగా కనుపిస్తున్నాయి. కాని దారం ఒక్కటే. అన్ని పూలలో ఒకే దారం చేరిపోయింది. ఈ flowers లో మార్పు లుంటున్నాయి. yesterday మొగ్గ. ఈనాడు విచ్చింది. రేపు వాడిపోతుంది. ఈ flowers లో యీ మార్పు వుంటుంది. కాని yesterday దారమే. Today దారమే. Tomorrow దారమే దారంలో మార్పు రాదు. అనేకత్వమైన జీవరాసులందు ఏకత్వమైన దారమనేది బ్రహ్మసూత్రం

గా బయలు జేరింది. కాబట్టి అందరి యందు వున్న సూత్రం ఒక్కటే. ఆసూత్రమును సూత్రప్రాయముగా గుర్తించినప్పుడు మానవత్వము చక్కగా అర్థమవుతుంది. దీనినే బ్రహ్మసూత్రము అన్నారు.

భాగవతము, భారతము, భగవద్గీత, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు ఇక్కడ భారతము యొక్క essence గీత. గీత యొక్క essence బ్రహ్మసూత్రము. ఈ వేదముల యొక్క సారమే ఉపనిషత్తులు. ఈ ఉపనిషత్తుల యొక్క సారమే గీత. కనుకనే నేను సర్వోపనిషత్ సారస్వరూపుడను. ఉపనిషత్తులన్నీ గోవులు. ఈ cow నుండి మనం పాలు పితకాలి. పాలు పితకాలంటే దానికొక దూడ వుండాలి. దూడను చూస్తే కాని గోవు పాలివ్వదు. కనుక ఉపనిషత్తులనే గోవుల దగ్గర పవిత్ర హృదయుడైన మానవుడు బిడ్డవలె చూపించాడు. మానవులకంతా ప్రతినిధి అర్జునుడు. అర్జునుడనే దూడను చూపించి, కృష్ణుడనే cowboy పాలు పితికాడు. ఆ పాలే ఉపనిషత్ సారము. ఆపాలు ఎవరికోసం? గోవు తన పాలు తాను త్రాగదు. ఇక దూడ బాగా త్రాగి గంతులు వేస్తుంది. దానికింక అవసరము లేదు. ఇక పితికేవాడు నిత్య తృప్తుడు. కాబట్టి యీ పాలు ఎవరికి? సుధీజనులకు అన్నారు. ఎవరు మంచి గుణవంతులుగా వున్నారో వారికి దీనిని నేను అందిస్తాను అన్నాడు.

మనము గుణములను పెంచుకోవాలంటే మన ధర్మాన్ని అనుసరించాలి. దేహమనేది ధర్మను బంధం. ధర్మం కోసం వచ్చింది దేహం. దేహధర్మమనే దానిని మనం ఆచరణాధర్మంలో ప్రవేశించి తద్వారా ఆత్మ ధర్మంగా రూపొందాలి. శరీర మాద్యం ఖలు ధర్మ సాధకం. కాలు దగ్గర నుండి తల దగ్గర వరకు ధర్మాన్ని ఆచరించాలి. కాలు కూడా సరియైన మార్గంలో పోవాలి. కన్ను కూడా సరియైన రీతిలో పోవాలి. అదే నిజమైన మార్గము అన్నారు. అదే పిల్లలకు నేను అప్పుడప్పుడు చెబుతూ వుంటాను. See no evil. See what is good. Hear no evil. Hear what is good. Talk no evil. Talk what is good. Think no evil. Think what is good. Do no evil do what is good. That is the way to God. Always bad look, bad talk, bad hear, bad job అది animal. మానవత్వంలో భగవద్గీత చెప్పింది ఒక్కటే ఒక్కటి. చాలా మంది భగవద్గీత యోగాన్ని గురించి చెప్పింది; భగవద్గీత భక్తిని గురించి చెప్పింది, భగవద్గీత జ్ఞానాన్ని గురించి చెప్పింది అని ఎన్నో చెప్తూ వుంటారు. కాని దీనిని గురించి చెప్పలేదు. First శ్లోకము 'ధర్మక్షేత్రే... లో 1st word ధర్మ. Last శ్లోకములో 'యత్ర యోగేశ్వర.... మమ' Last శ్లోకములో last word మమ. మొదటిది ధర్మ. చివరది మమ. మమ ధర్మ. మానవుని ధర్మము మమ ధర్మము. మమ ధర్మము. నా ధర్మము. First head Last feet. middle నాభి. అదే. ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' నేను వచ్చింది ధర్మ సంస్థాపనార్థము. ఆ ధర్మం కూడా నాభివలె మధ్యలో వుంది. సర్వధర్మాన్ పరిత్యజ్య.... నన్ను నీవు శరణు జొచ్చు. సర్వధర్మములు నాకు వదిలిపెట్టు. నేను అన్నీ చూసుకుంటాను. అంతేగాని ఒకటి నాది, ఒకటి నీది అని divide చేయకూడదు. ఈ partnership

business అనేది భగవంతుడు ఒప్పుకోడు. నీదాక అర్ధము షేరు నీదాక అర్ధము షేరు అంటే జరగదు. full share తీసుకోవాలి. అదే శరణాగతి. ఏది చేసినా, ఏది చూచినా అంతా నే అర్పితము అనుకోవాలి. ఏ కర్మ చేసినా సర్వకర్మ భగవత్ప్రీత్యర్థం. నాలో వున్నది భగవంతుడే. అతనే యీపని చేస్తున్నాడు. ఆ విధమైన భావంతో వుండాలి. నీవు ఏపని చేసినా ఎవరి తృప్తి కోసం చేస్తున్నావు? ఎవరో బయట వారి తృప్తి కోసం కాదు. నీవు అన్నం తింటున్నావు. ఎవరి తృప్తి కోసం? నీ తృప్తి కోసమే. నీవు నిద్రపోతున్నావు. ఎవరి తృప్తి కోసం? నీ తృప్తి కోసమే. నీవు షర్టు వేసుకుంటున్నావు. ఎవరి తృప్తి కోసం? నీ తృప్తి కోసమే. Self అనేది అందరి యందు వుంటున్నది. అదే selflessness. కానీ దేహ రీతిగా కాదు. ఆత్మరీతిగా. I am ఆత్మ. I am ఆత్మ అనే భావాన్ని పెట్టుకోవాలి.

కనుక అందరియందు వుండినటువంటిది నేను. నేను. అది మారనటువంటిది. అదే అహం అన్నారు. అహం దేహాన్ని కాదు. నేను దేహమును కాదు. అహం జీవాన్ని కాదు. అహం బ్రహ్మాన్ని కాదు. అహం బ్రహ్మాస్మి అంటే there are two. I am with dual mind is half blind. అహం - నేను. ఈ రకమైన స్థితికి నీవూ నేను ఒక్కటే. You and I are one is wrong. You and I are we. we and we are one. అక్కడా మనమిద్దరు ఇక్కడా మనమిద్దరు. ఇక్కడ నేను అక్కడ నీవు రెండు కలిసినటువంటిదే we. అందరూ ఒక్కటే అదే ఏకాత్మ భావము. ఏకోవసి సర్వభూతాంతరాత్మ. ఏకం సత్ విప్రా బహుధా వదంతి. ఓమిత్యేకాక్షరం బ్రహ్మ. అన్నీ ఒక్కటే. ఆ ఒక్కటిని మాత్రం మనం వదలకూడదు. నీవు ఎన్నో పెట్టుకొని లక్షలు కోట్లకు పోతుంటావు. ఆ లక్షలు కోట్లంతా ఒకటినుండి వచ్చినవే. Here is one. Here is thousand. thousand గొప్పదని అనుకుంటున్నావు. కాని one గొప్పది. 1+1+... thousand అయిపోతుంది. ఒకటి లేకపోతే there is no thousand. 1 is hero world is zero. One is hero God. Hero is I. ఆ one లేకుండా ఎన్ని జీరోలు పెట్టినా జీరోస్. కనుక భగవంతుని ప్రక్కన పెట్టుకొని ఎన్నిపనులైనా చేసుకో. అన్నీ పవిత్రమే అయిపోతాయి. భగవంతుని దూరంగా పెట్టుకొని ఎన్నిపనులు చేసినా అవన్నీ నీవు లోకరీతిగా జయించవచ్చు. కానీ conscious నీవు తృప్తి పడవు. Hero becomes zero if he forgets God. ఎవడు భగవంతుని మరుస్తాడో వాడు zero. కనుక భగవంతుని పెట్టుకుని ఎంతైనా నీవు చేసుకో.

పాండవులకు కౌరవులకు వున్న సన్నిహిత సంబంధ బాంధవ్యములను ఆలోచించండి. పాండవులు ఎలాంటి కష్టసమయములోనైనా కృష్ణా కృష్ణా. భార్యకు పరాభవము జరిగింది. కృష్ణా కృష్ణా. అడవిలో ఆకులలములు మేస్తున్నారు. అప్పుడు కూడా కృష్ణా కృష్ణా. మనవాళ్ళకు కొంచెం కష్టాలొస్తే భగవంతుడు నాకు కష్టాలిచ్చాడు ఆ కృష్ణుడే నాకు వద్దు సుఖాలు కనుక వస్తే యింక యింటినిండా ఫోటోలు పెట్టేస్తారు. దుఃఖము వస్తే ఫోటోలు తీసేస్తారు. ఇది కేవలం బలహీనత. ఇది నిజమైన భక్తి కాదు. కష్టసమయంలో గాని

307118908

నష్ట సమయములోగాని, దుఃఖ సమయములోగాని failure in failure. ఎలాంటి పరిస్థితులలోనైనా కృష్ణుని ముందు పెట్టుకున్నారు. First God, next world. Last I. I అనేదానిని Last లో పెట్టారు. కాని కౌరవులు ఏమి చేశారు? First I, next world Last God. పాండవులంతా కృష్ణుని ముందుపెట్టుకొని యుద్ధంలో ప్రవేశించారు. అందువల్లనే వారికి విజయం కలిగింది. కౌరవులు కృష్ణుని వెనుక పెట్టారు. అంతా అపజయమే. కౌరవులు నూరు మంది అన్నదమ్ములు. ఒక్క తల అయినా నిల్చలేదు. పాండవులు ఐదుగురే. అందరూ క్షేమంగా వున్నారు. కారణం ఏమిటి? భగవంతుని ముందుపెట్టుకు వెళ్లారు. కనుక భగవంతుడు ముందుకు lead చేస్తాడు. అందువల్ల వారు చక్కని ఆనందమును అనుభవించారు. విజయం సాధించారు. భగవంతుని ముందుపెట్టుకొని మీ విద్యను, మీ పనులను, మీ కర్తవ్యములను, మీ కర్మను మీరు ఆచరిస్తూ పొండి. కాని వెనుక మాత్రం పెట్టుకొని మీరు పోకండి. మీ వెంటనే, జంటనే, యింటనే, కంటనే.. అది యీనాటి పిల్లలకు అత్యవసరం.

ఈనాటి యువకులే రేపటి పౌరులు. రేపటి పౌరులే యీదేశ మంచిచెడ్డలకు ఆధారము. దేశ సౌభాగ్యమును కాపాడాలంటే విద్యార్థులకే తగిన సామర్థ్యము వుంది. కనుక విద్యార్థులు మంచిగుణములు కలిగి, పవిత్ర నడతలు కలిగి, తల్లిదండ్రులకు తగిన సంతోషాన్ని అందించే వారుగా తయారు కావాలి. ఎందుకోసం యీనాడు మీ తల్లిదండ్రులకు సంతోషాన్ని యివ్వాలి? భవిష్యత్తులో నీవు సంతోషాన్ని అనుభవించటం కోసం. యద్భావం తద్భవతి. ఈనాడు తల్లిదండ్రులను బాధించిన వాడు రేపు తన బిడ్డలచేత తాను బాధింపబడతాడు. రేపటి దినం నీకొడుకు నిన్ను కాళ్లతో తంతాడు. కనుక మనం యీనాడు తల్లిదండ్రులను గౌరవిస్తే రేపు మన పిల్లలు మనలను గౌరవిస్తారు. ఏవిత్తనం నాటామో అలాంటి చెట్టే మొలుస్తుంది. కనుక ముందు మనం బాగుపడాలంటే యీనాడు మనం సరియైన గౌరవాన్ని అందించాలి. ఎందుకోసం గౌరవించాలి? నీ blood, నీ food, head, డబ్బు నీ parents gift. అంతా పేరెంట్సుదే. అలాంటి parentsని మనం గౌరవించకుండా పోతే రాక్షసులు అలాంటి వాడు చచ్చిన వానితో సమానం. Living death. వాడు వుండినా చచ్చిన వానితో సమానం. కాబట్టి యీనాడు కానంటే రేపైనా ఆ ఫలితంతాను అనుభవిస్తాడు. పిల్లలు బాగా మనసులో పెట్టుకోండి. ఈ విధంగా వుండి తల్లిదండ్రులకు తగిన సంతోషాన్ని యివ్వండి. అదే స్వామి కోరేది. స్వామిని మీరే మాత్రం చూడనక్కర లేదు. తల్లిదండ్రులను సంతోషపెడితే నన్ను సంతోషపెట్టినట్లే. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ. తల్లిదండ్రులను సంతోషపెడితే జగత్తునంతా సంతోషపెట్టిన వారమవుతాము. రాముడు ఎందుకు అరణ్యానికి వెళ్లాడు. పితృవాక్య పరిపాలన కోసం వెళ్లాడు. చూశారా! తండ్రి ఆజ్ఞ శిరసా వహించాడు. తలపేని మనిషి వాడు ఘటోత్కచుడు. తిండికోసం బ్రతికిన వాడు. కనుక live for not living. పశుపక్ష్యాదులు కూడా జీవిస్తున్నాయి. Education should be for life not for living. ఆవిధమైన లక్ష్యమును మీరు పెట్టుకోవాలి.